క్లుప్తంగా

బడుల్లో సమస్యలు పరిష్కరించాలి



సిరికొండ: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. నాయకులు ఆశిష్, రాజేష్, రవీందర్, సాయిచంద్, సునీల్, సురేందర్ పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి



సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు ధర్పల్లి బాబురావు డిమాండ్ చేశారు. ఈమేరకు తహసీల్దార్ రవీందర్‌రావుకు సోమవారం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. బాబురావు మట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200 రోజులు గడుస్తున్నా ఇంత వరకు రైతుల రుణాలను మాఫీ చేయకపోవడం శోచనీయమన్నారు. హామీలను వెంటనే అమలు చేయకపోతే పార్టీ పక్షాన రైతులను సంఘటిత పరిచి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. నాయకులు గోపి, బచ్చు మారుతి, కిరణ్, అజయ్, స్వామి, కిషన్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి



నిజామాబాద్‌నాగారం: నగరంలో ఈనెల 15న పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు అన్నారు. నాందేవ్‌వాడలోని కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్షుడు సిర్ప హనుమాండ్లు మాట్లాడుతూ.. 30శాతం ఫిట్‌మెంట్‌తో పేడివిజన్ కమిషన్ విడుదల చేయాలన్నారు. సుదం మధుసూదన్, నారాయణ, వీరయ్య, గంగాధర్, భోజరావు, బన్సీలాల్, రాజేందర్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



ఖలీల్‌వాడి: నగరంలోని శివాజీనగర్‌లో వైఎస్ఆర్ స్కూటర్ మెకానిక్, వైఎస్ఆర్ అభిమాని నూరు బిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. గోపి, ప్రభాకర్, రాజు, ఎన్‌బి రాజా, రఫిక్ ఉన్నారు.

మాజీ మంత్రి డీఎస్‌కు..

నిజామాబాద్ అర్బన్: నగరంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘంలో సోమవారం మాజీ మంత్రి డీ శ్రీనివాస్ చిత్రపటం వద్ద బీసీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, డీఎస్ సేవలను కొనియాడారు. మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, ధర్మపురి సురేందర్, జిల్లా అధ్యక్షుడు మాడవీటి వినోద్ కుమార్, సంఘ నాయకులు ఆకుల ప్రసాద్ నారాయణరెడ్డి, రవీందర్, చంద్రమోహన్, ప్రభాకర్, రవికుమార్, రమేష్, విజయకుమార్ రమణ పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో 'విద్యుత్ ప్రజావాణి'



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి డివిజన్ కార్యాలయంలో సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహించారు. ఈసందర్భంగా డీఈ ఉత్తమ్ కుమార్ జాడే విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కొండూరు గ్రామ రైతులు 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ పై ఎక్కువ మోటార్లు ఉండటం వల్ల ట్రాన్స్‌ఫార్మర్‌లో తరచూ సమస్యలు వస్తున్నాయని ఫిర్యాదు అందజేశారు. డీఈ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అధికారులను పంపించి పరిశీలన జరిపి, చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

కొనసాగుతున్న కౌన్సెలింగ్

నిజామాబాద్ అర్బన్: ఇంజినీరింగ్‌లో ప్రవేశాలకు సంబంధించి వెబ్ కౌన్సెలింగ్ కొనసాగుతోంది. మూడోరోజైన సోమవారం 630 మంది విద్యార్థుల ధ్రువపత్రాలను పాలిటెక్నిక్ కళాశాలలో పరిశీలించారు. విద్యార్థులు తప్పనిసరిగా వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలని కౌన్సెలింగ్ సమన్వయకర్త శ్రీరామ్‌కుమార్ సూచించారు.

ఇక్కట్లు తీరేదెప్పుడు..?

- అసంపూర్తిగా ఆర్వోబీ పనులు
- వర్షాలకు చిత్తడిగా మారుతున్న రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



ఆర్వోబీ పనుల వద్ద నిలిచిన వర్షపునీరు

నిజామాబాద్ రూరల్: మండల పరిధిలోని మాధవనగర్ రైల్వేగేట్, ఆర్వోబీ(రైల్వే ఓవర్ బ్రిడ్జి) సమీపంలో రహదారులు అధ్వానంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్వోబీ వద్ద పనులు జరిగే సమయంలో రహదారులు చాలావరకు ధ్వంసం కావడంతోపాటు పలుచోట్ల గుంతలుగా మారాయి. ప్రస్తుత వర్షాకాలం కావడంతో వర్షాలు కురిసినపుడు ఆర్వోబీ పనులు జరిగే ప్రదేశంలోని రహదారులు పూర్తిగా బురదమయంగా మారుతున్నాయి.

అలాగే రోడ్డుపై గుంతలు ఉండటంతో నీరు నిలిచి గుంతలు కానరాని పరిస్థితి నెలకొంది. దీంతో ద్విచక్రవాహనదారులు గుంతలు గమనించక ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయాల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది.

ప్రమాదకరంగా కల్వర్టు..

బైపాస్ సమీపంలోని రోడ్డు పక్కన ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో గోయ్యి ఉండటంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవ్వుతున్నారు. వాహనారలు అదుపుతప్పి అందులోపడే అవకాశం ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయించి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి

ఆర్వోబీ పనులు జరిగే ప్రదేశంలో రోడ్లు అధ్వానంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలకు రోడ్లపై గుంతల్లో నీరు నిలిచి చిత్తడిగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్లకు మరమ్మతులు చేయించాలి. –అంబట్ల రాజేశ్వర్, ప్రయాణికుడు



రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు





ఆర్వోబీ వద్ద గుంతలమయంగా మారిన రహదారి

త్వరలోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- జక్రాన్‌పల్లిలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



జక్రాన్‌పల్లిలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి: త్వరలోనే రైతులందరికీ రూ.2లక్షల రుణాలు మాఫీ చేసి తీరుతామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 3500 ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను ఎమ్మెల్యే సోమవారం సందర్శించారు. అలాగే జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ సెంటర్ ప్రారంభించారు. అనంతరం అరుంధతి ఫంక్షన్‌హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించి, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. త్వరలోనే డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోడల్ స్కూల్‌లో బాత్‌రూమ్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ ఏర్పాటు కోసం ప్రత్యేక నిధుల నుంచి రూ.10లక్షలు కేటాయిస్తానని హామి ఇచ్చారు. పీసీసీ రాష్ట్ర కార్యదర్శి శేఖర్‌గౌడ్, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, తహసీల్దార్ కిరణ్మయి, మాజీ ఎంపీపీలు అనంత్‌రెడ్డి, రాజన్న, చిన్నారెడ్డి, చిన్న సాయరెడ్డి, నర్సారెడ్డి, బాల్‌కిషన్, నరేష్, వినోద్, సొసైటీ చైర్మన్లు శ్రీనివాస్, గంగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వసంత్‌రావు, లక్ష్మణ్, గంగారెడ్డి, రమేష్, అభిలాష్, జితేందర్‌నాయక్, రాజు, తెల్లన్న, ఆర్‌ఐ ప్రవీణ్ పాల్గొన్నారు.

బకాయి వేతనాలను వెంటనే చెల్లించండి



ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

నిజామాబాద్‌నాగారం: అలీసాగర్, గుత్ప లిఫ్టి ఇరిగేషన్‌లో పనిచేసే కార్మికులకు గత నాలుగు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు, కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం నగరంలోని ఇరిగేషన్ ఎస్ఈ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్ఈ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం లేబర్ అధికారులకు కూడా వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి నూర్జహాన్, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించడం లేదన్నారు. మూడు, నాలుగు నెలలపాటు బకాయిలు పెడుతుండటంతో కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన వేతన బకాయిలతో పాటు పీఎఫ్ ఈఎస్ఐ ఇవ్వాలన్నారు. లేనియెడల కార్మికులు సమ్మె చేస్తారని హెచ్చరించారు. కార్మిక నాయకులు గణేష్, మైపాల్, కార్తీక్, బుచ్చన్న, సందీప్, ప్రవీణ్, అజయ్, నరేష్ పాల్గొన్నారు.

ఆర్మూర్ డివిజన్‌లో ఇదేమి లెక్క!

- రెండు గంటలు ఫోన్ పని చేయకపోతే లైన్‌ఇన్‌స్పెక్టర్ సస్పెండ్
- మరో లైన్‌మన్ 45రోజులు విధుల్లోకి రాకున్నా జీతం

నిజామాబాద్‌నాగారం: జిల్లా విద్యుత్‌శాఖ ఏ చిన్న సంఘటన అయినా చర్చనీయాంశంగా మారుతుంది. ఇటీవల ఆర్మూర్ డీఈపై ఒక పక్క ఏపీటీఎస్ పోలీసులు విచారణ చేస్తున్నారు. మరోపక్క డివిజన్‌లోని పెర్కిట్ సెక్షన్‌లో జరిగిన ఘటనలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కేవలం రెండు గంటల పాటు ఫోన్ పని చేయకపోతే లైన్‌ఇన్‌స్పెక్టర్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. కానీ 45రోజులు విధులకు రాకున్నా మరో లైన్‌మెన్‌కు మాత్రం ఫుల్ జీతం ఇచ్చారు. దీంతో అధికారులు తీరుపై అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. పెర్కిట్ సెక్షన్ పరిధిలో కరెంట్ సరఫరాలో అంతరాయం కలిగితే తన పై అధికారులు ఫోన్లు చేస్తే లైన్ ఇన్‌స్పెక్టర్ స్పందించలేదు. దీంతో సెక్షన్ ఏఈ, ఏడీఈ సీరియస్‌గా స్పందించి డీఈ ద్వారా అతడిని మే 9న సస్పెండ్ చేయించారు. ఇదే సెక్షన్ ప్రాంతంలో లైన్‌మెన్ పాపయ్య 2023 ఆగష్టు 19న మెడికల్ గ్రౌండ్‌లో సెలవుల్లో వెళ్లి అక్టోబర్ 10న విధుల్లో చేరాడు. అయితే సుమారు 45 రోజులు జీతం ఇవ్వడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నూతన చట్టాల అమలుపై అభిప్రాయ సేకరణ



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఖలీల్‌వాడి: నగరంలోని సీపీ కార్యాలయంలో సోమవారం హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక కమిటీ అధికారులు నూతన చట్టాల అమలుపై అభిప్రాయాలు సేకరించారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు (భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధీనియం) తీసుకువచ్చిన విష యం తెలిసిందే. చట్టాల అమలుతీరుపై అభిప్రాయ సేకరణకు ఒక కమిటీని ఏర్పాటు చేయగా హైదరాబాద్ డైరెక్టర్ రాజశేఖరన్ ఆధ్వర్యంలో అధికారులు నగరానికి విచ్చేశారు. సీపీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో చర్చించి వారి సందేహాలను, అభిప్రాయాలను సీడీటీఐ హైదరాబాద్ డైరెక్టర్ రాజశేఖరన్, సీపీ కల్మేశ్వర్‌తో కలిసి సేకరించారు. జిల్లా న్యాయ అధికారి సునీత కుంచాల, ఇతర జిల్లా న్యాయ అధికారులను కలిసి నూతన న్యాయ చట్టాల అమలు తీరుపై సమగ్రంగా చర్చించారు. పలు పోలీస్‌స్టేషన్లను పరిశీలించారు. అధికారులు కుర్ర శ్రీనివాస్, రాజేష్ కుమార్ ఝు, సూరేపల్లి శ్రీనివాస్, రాజా వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, బస్వారెడ్డి తదితరులున్నారు.

సార్.. ఇక్కడే ఉండండి..





హెచ్‌ఎం రవీందర్‌ను చుట్టుముట్టిన విద్యార్థులు.. రవీందర్‌ను సన్మానిస్తున్న గ్రామపెద్దలు

- రామేశ్వర్‌పూర్ పాఠశాల విద్యార్థుల వేడుకోలు
- బదిలీపై వెళ్లనున్న ఉపాధ్యాయుడు

మోపాల్(నిజామాబాద్‌రూరల్) /సుభాష్‌నగర్: మోపాల్ మండలంలోని రామేశ్వర్‌పూర్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మాలోత్ రవీందర్ బదిలీపై వెళ్తుండటంతో 'సార్.. ఇక్కడే ఉండండి' అని విద్యార్థులు వేడుకున్నారు. తన చుట్టూ చేరి వెళ్లొద్దని భావోద్వేగానికి గురయ్యారు. రవీందర్ కూడా ఈ తండా పాఠశాలతో 23 ఏళ్లుగా ఉన్న జ్ఞాపకాలను నెమరువేసుకుని కంటతడి పెట్టారు. బదిలీపై వెళ్తున్న రవీందర్‌తోపాటు భారతికి సోమవారం పాఠశాలలో గ్రామ పెద్దలు, విద్యార్థులు ఘన వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ఎంఈవో రామారావు హాజరై, మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని, ఎక్కడ విధులు నిర్వర్తించినా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించాలని అన్నారు. రవీందర్ మాట్లాడుతూ.. తాను ఎక్కడికి వెళ్లినా రామేశ్వర్‌పూర్ విద్యార్థులకు అన్నిరకాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు. మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్, గేమ్‌సింగ్, వెంకటలక్ష్మీ, సాయిలు, రవీంద్రకుమార్, రవీందర్‌రెడ్డి, రంగారావు, సంగ్యానాయక్, సురేష్, నారాయణ, శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల ధర్నా



ఖలీల్‌వాడి: తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన ధర్నా సోమవారం మూడోరోజు కొనసాగింది. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు ఖైరి దేవగంగు, గౌరవ అధ్యక్షులు, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ.. , అంగన్‌వాడీ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని, ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 10ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జ్యోతి, గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ(తెలుగు)-12.25, 3.50, 7.15, 10.50
స్క్రీన్-2	కల్కి-2898 ఏడీ(తెలుగు) -10.30 కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు) -2.00,5.30
స్క్రీన్-3	కల్కి-2898 ఏడీ (3డీతెలుగు) - 4.05, 07.20, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు)- 11.00, 2.45, 6.30, 10.15
స్క్రీన్-2	డెస్పి ఎబుల్ మీ4(3డీ-తెలుగు) - 11.40, 2.00, 4.20, 6.40 డెస్పి ఎబుల్ మీ4(3డీ- ఇంగ్లిష్)- 9.00
స్క్రీన్-3	ఎం.ఎస్.ధోని (హిందీ)- 11.30, 10.45 కల్కి-2898 ఏడీ(తెలుగు)-3.15, 7.00
స్క్రీన్ -4	కిల్(హిందీ)-11.15, 1.45, 8.00, 10.30 - ఎం.ఎస్.ధోని(హిందీ)- 4.15
దేవి	మహారాజ (తెలుగు)
నటరాజ్	కల్కి-2898 ఏడీ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)

సంక్షిప్తం

మాజీ సీఎం జగన్‌ను కలిసిన నాయకులు



తెయూ(డిచ్‌పల్లి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సోమవారం తెలంగాణ యూనివర్సిటీ వైసీపీ విద్యార్థి నాయకుడు కరుణాకర్ కలిశారు. విద్యారంగ సమస్యలపై పోరాడా లని వైఎస్ జగన్ సూచించినట్లు కరుణాకర్ తెలిపారు.

తీజ్ పండుగను ఘనంగా నిర్వహిస్తాం

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ గిరిజన శక్తి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం తీజ్ పండుగ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. బంజారాల సంస్కృతిని కాపాడాలనే ఉద్దేశంతో క్యాంపస్‌లో తీజ్ పండుగను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు నాయకులు తెలిపారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ

తెయూ(డిచ్‌పల్లి): ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో క్యాంపస్‌లో ర్యాలీ నిర్వహించారు. ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఏబీవీపీ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా మారిందన్నారు. విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ ముందుండి పోరాటం చేస్తుందన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్ మాజీ సర్పంచి గంగాప్రసాద్ తల్లి రాయికంటి పద్మ ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సోమవారం పరామర్శించారు. బాడ్సి శేఖర్‌గౌడ్, ముప్ప గంగారెడ్డి, సాయిరెడ్డి, నరేష్, నారాయణ, రఘు, మోహన్‌రెడ్డి ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ విద్యు త్ డీఈ (టెక్నికల్)గా రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సుమారు 3నెలలు వ్యక్తిగత సెలవుల్లో వెళ్లారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి డీఈటీగా కన్‌స్ట్రక్షన్ డీఈ వెంకటరమణ బాధ్యతలు నిర్వహించారు.

మహిళలకు చీరల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ భవనంలో సోమవారం ఐద్వా మహిళ సంఘం, బాసపోశెట్టి కుటుంబ సభ్యులు సంయుక్తంగా బాస పోశెట్టి వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సూరి మాట్లాడుతూ.. పేదల కోసం, పద్మశాలి కుల అభివృద్ధి కోసం పోశెట్టి కృషి చేశారని అన్నారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. న్యాయవాది రాజేశ్వర్, సరోజ, దక్ష, అనిత, సుజాత పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామానికి చెందిన స్నేహ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. సోమవారం విద్యార్థినిని నల్లవెల్లి జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం మాధురి, ఉపాధ్యాయులు సన్మానించారు.

విద్యార్థులకు అభినందన



నిజామాబాద్‌నాగారం: తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రస్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో నగరంలోని విజయ్ పాఠశాల విద్యార్థులు శ్రీమయి, ఉజ్వల, విష్ణుష్, మిళింద్ ఉత్తమ ప్రతిభ చాటారు. సోమవారం విద్యార్థులను స్కూల్ వ్యవస్థాపకురాలు అమృతలత అభినందించారు.

రూ.4వేల జీవనభృతి ప్రకటించాలి



ఖలీల్‌వాడి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీడీ కార్మికులకు రూ.4వేల జీవన భృతి వెంటనే అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ కోరారు. నగరంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీడీ పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదనీ, కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. లేదా జీవనభృతి ఇచ్చి, ఆదుకోవాలన్నారు. నాయకులు సూర్య శివాజీ, ఆకుల పాపయ్య, భూమేశ్వర్, భూమన్న, దాసు, గంగాధర్, శివకుమార్, పద్మ, సుప్రియ, పోశెట్టి, బాలయ్య, పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

రెంజల్(బోధన్): మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని రెంజల్, దూపల్లి, వీరన్నగుట్ట, దండిగుట్ట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సోమవారం సందర్శించారు. పాఠశాల పనులను పరిశీలించారు. ఎంపీవో గౌస్ ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)


24 క్యారెట్స్	73,100	వెండి (కిలో)	94,000
22 క్యారెట్స్	67,610	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	50	70	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	100	130	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	75	గోబిపువ్వు	30	50
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	75	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	75
పుదీనా	50	75	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	60	80			

– సుభాష్‌నగర్

వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలి



మోపాల్: గ్రామాల్లో వీఆర్వో వ్యవస్థను తిరిగి పునరుద్దరించాలని తెలంగాణ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ జేఏసీ అధ్యక్షుడు మోహన్, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి కోరారు. ఈ మేరకు నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సోమవారం రాత్రి తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వీఆర్వో వ్యవస్థను తిరిగి పునరుద్ధరించడం వల్ల ప్రభుత్వంతో పాటు ప్రజలు, రైతులకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. జేఏసీ ప్రతినిధులు వినోద్, సుమన్, సుభాష్, చక్రధర్, యుగేందర్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.